TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 161 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.05.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నల్లమలసాగర్‌పై సుప్రీంలో బలంగా వాదనలు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన పోలవరం–నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు సీనియర్ న్యాయ నిపుణులతో చర్చలు జరిపింది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్నిఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు.



అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్ కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను పూనుకుంది. తక్షణమే పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ పనులు ఆపేలా సుప్రీంకోర్టు ఆదేశించాలని పలు అంశాలను ప్రస్తావించింది. మొదట్లో ఆమోదించిన మేరకు పోలవరం ప్రాజెక్ట్ పనుల స్వరూపం ఉండాలనీ, విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కావని పిటిషన్‌లో స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫిజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. అందుకు సంబంధించి కేంద్ర జల సంఘం, కేంద్ర జల మంత్రిత్వ శాఖ, గోదావరి నీటి యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందనీ, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొంది.

## కాళేశ్వరంపై కక్ష పాలమూరుపై పగ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణకు నెంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. 'నదీ జలాలు– కాంగ్రెస్ ద్రోహాలు'అనే అంశంపై ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ఇచ్చారు. అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కట్టుకథలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిట్ట కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెప్పి సభను, ప్రజలను తప్పుదోవ పట్టించిన రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదిలో 811 టీఎంసీల్లో ఆంధ్రకు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించింది కాంగ్రెస్సేనని గుర్తు చేశారు.

ఏపీ పునర్విభజన చట్టంలోనే ఇది ఉందన్నారు. దీంతో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు కాంగ్రెస్ మరణశాసనం రాసిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలోనే కృష్ణా ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగిద్దామంటూ నిర్ణయించిందని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రశ్నిస్తే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని చెప్పారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు లోపాయికారి ఒప్పందం జరిగిందన్నారు. తెలంగాణ ప్రాజెక్టులను కుట్రపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంపై కక్షగట్టారనీ, పాలమూరుపై పగబట్టారని అన్నారు. పాలమూరుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్, టీడీపీ ద్రోహం చేస్తే రేవంత్‌రెడ్డి దాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు.



బీఆర్‌ఎస్ హయాంలో 48.74 లక్షల ఎకరాల ఆయకట్టు

ఉమ్మడి ఏపీలో 1956 నుంచి 2004 వరకు 36 లక్షల ఆయకట్టు ఉందని హరీశ్‌రావు అన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేండ్లలో 5.71 లక్షల ఆయకట్టు కాంగ్రెస్ తెచ్చిందని గుర్తు చేశారు. 60 ఏండ్లలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు 42.77 లక్షల ఎకరాల ఆయకట్టు నీళ్లిచ్చాయని వివరించారు. 2014 నుంచి 2023 వరకు తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్ హయాంలో కొత్తగా 17.24 లక్షల ఆయకట్టు తెచ్చామనీ, 31.50 లక్షల ఎకరాలను స్థిరీకరించామని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో మొత్తం 48.74 లక్షల ఎకరాల ఆయకట్టును సాధించామని గుర్తు చేశారు. కానీ అసెంబ్లీ సాక్షగా రేవంత్ అబద్దాలు చెప్పారని విమర్శించారు. దీన్ని బట్టి ఎవరి నాలుక కోయాలని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి చీము, నెత్తురు ఉంటే రాజ్‌భవన్‌కు వెళ్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన దేవుళ్లను కూడా మోసం చేసిన ఘనుడని అన్నారు.

మరో జలపోరాటానికి శ్రీకారం

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని హరీశ్‌రావు చెప్పారు. కానీ చంద్రబాబు చెవిలో చెప్తే ఆ పనులు ఆగినట్టు సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం ఖండించిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టును 2020లోనే జగన్మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్జీటీకెళ్లి స్టే తెచ్చిందని ప్రకటన ఇచ్చిందని వివరించారు. ఇప్పుడు తలకాయ ఎక్కడ పెట్టుకుంటావ్ రేవంత్‌రెడ్డి అని ప్రశ్నించారు. కృష్ణానదీ జలాల విషయంలో కాంగ్రెస్ అన్యాయంపై ప్రశ్నిస్తామని చెప్పారు. ప్రజాక్షేత్రంలో ఎండగడతామనీ, ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని అన్నారు. అవసరమైతే మరో జల పోరాటానికి బీఆర్‌ఎస్ శ్రీకారం చుడుతుందన్నారు. తమకు అధికారం ముఖ్యం కాదనీ, తెలంగాణ ప్రజల హక్కులు ముఖ్యమని చెప్పారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీఆర్‌ఎస్ పోరాడుతుందన్నారు.

## ఒక్కమాటకే అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తారా..?

సూర్యాపేట : అమృత్ తెలంగాణ:ముఖ్యమంత్రి హరీశ్‌రావును ఒక్క మాట అన్న వెంటనే బీఆర్‌ఎస్ సభను బాయ్ కాట్ చేస్తుందా అని తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత హరీశ్‌రావును ప్రశ్నించారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఒక డ్రామా చేస్తే, బీఆర్‌ఎస్ మరో డ్రామా చేస్తోందన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలు చెప్పిందని ఆరోపించారు. సూర్యాపేటలో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో విచిత్ర పరిణామాలు చోటు చేసుకున్నాయని, అసలు సెషన్‌లో ప్రతిపక్షమే లేకుండా సభ సాగిందన్నారు. దీనివల్ల కృష్ణా జలాలపై సమగ్ర చర్చ జరగలేదని అన్నారు. కృష్ణానది విషయంలో స్టేక్ హోల్డర్స్ అయిన మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంశాలపై చర్చించాల్సి ఉండగా, అపెక్స్ కౌన్సిల్‌లో మాట్లాడి వచ్చిన అంశాలకే పరిమితమయ్యారని ఆరోపించారు.

కృష్ణా వాటర్ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులో కూడా రెండు రాష్ట్రాలను మాత్రమే ఉంచి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టిడ్యామ్ ఎత్తును ఐదు మీటర్లు పెంచుతున్నారని, దీనివల్ల తెలంగాణ వంద టీఎంసీల వరకు నీటిని నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. కానీ దీనిపై ఏమాత్రం చర్చ జరపకుండా ఒక లేఖ రాసి ప్రభుత్వం సైలెంట్‌గా ఉండిపోయిందని ఆరోపించారు. కర్నాటక ఎన్నికల కోసం అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇచ్చిందని, దీనివల్ల తుంగభద్రకు రావాల్సిన నీళ్లు ఆగిపోతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అప్పర్‌భద్రకు జాతీయ హోదా ఇవ్వడాన్ని, ఆల్మట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు–రంగారెడ్డి, నారాయణపేట్–కొడంగల్ ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలోనే 77.5 టీఎంసీలు కేటాయిస్తే, ఇప్పుడు 40 టీఎంసీలకే ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

3శాతం నీటివాటా తగ్గించే ఒప్పందానికి సంతకం చేసింది ఎవరు?

హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటున్నారని, అంతకుముందు తాను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నానని తెలిపారు. తెలంగాణకు మూడు శాతం నీటి వాటా తగ్గించే ఒప్పందానికి సంతకం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.



ఇప్పటికే కట్టిన ప్రాజెక్టులపై తెలంగాణకు 37 శాతం, ఆంధ్రాకు 63 శాతం వాటా ఉండేదని, కానీ కాళేశ్వరరావుగా పేరుపొందిన హరీశ్‌రావు తెలంగాణకు 34 శాతం నీళ్ల వాటాకే అంగీకరిస్తూ సంతకం చేశారని గుర్తుచేశారు. తాను అడిగిన ప్రశ్నలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సమాధానం చెప్పాలని, జూరాల నుంచి శ్రీశైలం వరకు ఇన్‌టేక్ పాయింట్ ఎందుకు మార్చారో కూడా వివరించాలని డిమాండ్ చేశారు. హరీశ్ రావు ధనదాహం కారణంగానే ఇన్‌టేక్ పాయింట్ శ్రీశైలానికి మారిందని ఆరోపించారు. ఏల్లూర్ పంప్ హౌస్‌ను అండర్ గ్రౌండ్ పంప్ హౌస్‌గా మార్చి దాదాపు రూ.1,400 కోట్లు ఖర్చు చేశారని, దాని వల్ల 30 మీటర్ల ఎత్తు పెరిగి నీటి కెపాసిటీ తగ్గిందని వివరించారు. అసెంబ్లీలో చెప్పాల్సిన అంశాలను పార్టీ ఆఫీస్‌లో చెప్పడం సరికాదని అన్నారు.

తనకంటూ ఓ గుంపును తయారు చేసుకుంటున్న హరీశ్‌రావు

సభలో మూసీ, జీహెచ్‌ఎంసీకి సంబంధించిన డివిజన్లపై చర్చ జరిగినప్పుడు ప్రతిపక్షం లేకుండా పోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి హరీశ్‌రావును ఒక్క మాట అన్న వెంటనే బీఆర్‌ఎస్ సభను బాయ్ కాట్ చేస్తుందా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ మిగతా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ కూడా తమ టైమ్‌ను హరీశ్‌రావుకే ఇవ్వమన్నారని తెలిపారు. అంటే హరీష్ రావు పార్టీలో తనకంటూ ఒక గుంపును తయారుచేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీకి తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని, పోరాటం చేయాల్సిన వాళ్లు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని, అయినా ఆ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాల్లో తనకూ బాధ్యత ఉందని చెప్పారు.

## సంక్రాంతికి ఊరెళ్లే వారికి అలర్ట్ : సీపీ సజ్జనార్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తగా తమ సమీప పోలీస్ స్టేషన్ లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించాలని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ కోరారు. ఇలా సమాచారం ఇవ్వడం వల్ల పోలీసులు తమ రెగ్యులర్ పెట్రోలింగ్‌లో ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని, తద్వారా నేరాల



నియంత్రణలో ప్రజల సహకారం కీలకమని ఆయన తెలిపారు.

## పేద విద్యార్థులకు ఏఐని అందుబాటులోకి తేవాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: విద్యావ్యవస్థలో వస్తున్న ఏఐ తదితర ఆధునిక సాంకేతికతను ఈ తరం ప్రతి విద్యార్థి వినియోగించేలా ప్రోత్సహించాలనీ, ప్రతి పేద విద్యార్థికి కూడా ఏఐ టెక్నాలజీని అందుబాటులోకి తేవాలని న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ కన్వెన్షన్ నిర్వహించారు. అందులో ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య, అధ్యక్షులు ఆదర్శ్ ఎం. సజీ, ఉపాధ్యక్షులు శిల్ప, జాతీయ ఉపాధ్యక్షులు రోహిత్ దాస్, ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ అధ్యక్షులు ఎస్.రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎ.లెనిన్ గువేరా, కార్యదర్శి అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వెనెజులాపై అమెరికా దాడిచేయడాన్ని, అధ్యక్షులు మదురోను నిర్బంధించ డాన్ని ఖండిస్తూ శ్రీజన్ భట్టాచార్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. కన్వెన్షన్‌ను ఉద్దేశించి ప్రబీర్ పురకాయస్థ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా వివిధ వర్గాల ఉద్యమాలను దినపత్రికలు, వార్తాఛానళ్లు ఏవిధంగా చూపిస్తున్నాయనే కోణాన్ని పరిశీలించాలని సూచించారు. టెక్నాలజీని పెట్టుబడిదారులు తమ ఉత్పత్తుల అమ్మకాల ప్రచారాలకు విరివిగా వినియోగించుకుంటున్న తీరును కండ్లకు కట్టినట్టు వివరించారు.

## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో సత్తా చాటిన కరాటే విద్యార్థులు.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 04: రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కరాటే పోటీలు ఆదివారం కరీంనగర్ లో జరిగాయి. ఈ సందర్భంగా ఈ కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా పరిధిలోని మెట్పల్లి కి చెందిన 9 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు డిస్టిక్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలిపారు. అండర్ 10 ఇయర్స్ కటాస్, స్పారింగ్ విభాగంలో విశృతి, అక్షర, శ్రీ రాజ్, ద్వితీయ స్థానం సాధించగా, అండర్ 12 ఇయర్స్ లో ఆరాధ్య, హరి చరిత్, ప్రథమత స్థానం సాధించగా, అండర్ 14 ఇయర్స్ లో శివ చరణ్, శ్రీవల్లి, శోభన్ లు ప్రథమ స్థానం సాధించారు. సాధించారు.రాష్ట్రస్థాయి ఛాంపియన్స్ కరాటే పోటీలలో వివిధ జిల్లాల నుండి నుంచి 8 వందల మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారని కరాటే మాస్టర్ అవినాష్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఛాంపియన్షిప్ ట్రోఫీలు, సర్టిఫికెట్లను టోర్నమెంట్ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్టిక్ట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ పసునూరి అవినాష్,కరాటే విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్స్ షిప్ ట్రోఫీలో గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మేడిపల్లి వద్ద ఆర్టీసీ బస్సు ,తవేరా వెహికల్ కి జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

### ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ అనిల్ యాదవ్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జనవరి 4 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో మేడిపల్లి గ్రామంలోని క్రాసింగ్ వద్ద ఉదయం తేదీ 4.1.2026 ఆదివారంరోజున మెట్పల్లి నుండి హైదరాబాద్ కి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఖా 16ఖజ 3599 నెంబర్ గల బస్సు మేడిపల్లి గ్రామంలోని భాస్కర హాస్పిటల్ వద్దకు తెల్లవారుజామున 4:45 గంటలకు చేరుకునేసరికి బస్సుకి ఎదురుగా తవేరా వాహనం ాూ 09 దీ= 4203 అను వాహనం యొక్క డ్రైవర్ అయిన ఠాగూర్ రాజేందర్ సింగ్ తండ్రిశంకర్ సింగ్ కోరుట్ల అనునతను అతని వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రాంగ్ రూట్ లో ఆర్టీసీ బస్సుకి ఎదురుగా వచ్చి ఆర్టీసీ బస్సుకి టక్కరి ఇవ్వగా తవేరా వాహనంలోని కోరుట్ల పట్టణానికి చెందిన సుంకేం రాజేష్ తో పాటుగా పలువురికి గాయాలు అయినవి. గాయపడ్డ వారు నిజాంబాద్ లోని వెల్నెస్ హాస్పిటల్ లో కొంతమంది మరియు కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో కొంతమంది చికిత్స పొందుతున్నట్టుగా సమాచారం,ఆర్టీసీ బస్ డ్రైవర్ కత్తి సత్యనారాయణ తండ్రి రాజం,57 సంవత్సరాలు, మెట్టుపల్లి కి చెందిన అనున్నతను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన



ఆర్టీసీ బస్సు తవేరా ఢీకొన్న దృశ్యం

ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ యాదవ్

# కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి: హైకోర్టు న్యాయమూర్తి సుజన.



కోర్టు భవనాల శంకుస్థాపన ప్రారంభోత్సవాల సందర్భంగా మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



కోర్టు భవనాల శంకుస్థాపన ప్రారంభోత్సవాల సందర్భంగా మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల,



ప్రధాన న్యాయమూర్తులకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్



కోర్టు భవనాలకు శంకుస్థాపన నిర్వహించిన దృశ్యం

నిర్మల్ జిల్లా సారంగాపూర్ జనవరి 4 అమృత్ తెలంగాణ నూతన కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి సుజన అన్నారు. ఆదివారం సారంగాపూర్ మండలం చించోలి. బి గ్రామ సమీపంలో పలు కోర్టుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుజన, లక్ష్మణ్, నర్సింగ్ రావు, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు పాల్గొన్నారు.

ముందుగా కోర్టు భవనాల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి సుజన మాట్లాడుతూ, జిల్లాలో నూతన కోర్టు భవనాలకు భూమి పూజ చేయడం సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టు భవనాలను త్వరితగతిన పూర్తి చేసి న్యాయ సేవలకు వినియోగంలోనికి తీసుకురావాలని పేర్కొన్నారు.

నూతన కోర్టు భవనాలకు అనువైన స్థలం కేటాయించడం గొప్ప విషయం: హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్.



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

జిల్లాలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి చక్కని చదునైన స్థలాన్ని అధికారులు కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టులను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయ సేవలు అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. కోర్టు భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.

కోర్టుల ఆధునీకరణ ద్వారా న్యాయ సేవలో వేగం పెరుగుతుంది: హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు.

కోర్టులు ఆధునీకరణ చెందడం ద్వారా, అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సమాజానికి న్యాయ సేవలు మెరుగ్గా, త్వరితగతిన అందించడానికి వీలు కలుగుతుందని హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు అన్నారు. జిల్లాలో నూతనంగా 12 న్యాస్థానాల భవనాలకు శంకుస్థాపనలు చేయడం శుభపరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు.

నూతన కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు లాభం చేకూరుతుంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నూతన జిల్లా కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు న్యాయవాదులకు ఎంతో లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. చించోలి.బి గ్రామ సమీపంలో నూతన కోర్టు భవనాలను నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రధాన న్యాయస్థానం పాటు, సీనియర్ జూనియర్ సివిల్ సెషన్స్ పోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఫ్యామిలీ న్యాయస్థానాలతో సహా మొత్తం 12 కోర్టు భవనాలను నిర్మించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కోర్టు భవన నిర్మాణాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలతోపాటు న్యాయమూర్తులకు, కోర్టు అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కోర్టు భవనాల నిర్మాణ పనులు నిర్ణిత గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఎస్పీ జానకి షర్మిలలు మాట్లాడుతూ, నూతన భవనాల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపనలు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తులు జిల్లాకు రావడం సంతోషకరమైన విషయమని తెలిపారు. నూతన న్యాయస్థానాల భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని ఆకాక్షించారు. కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తులు, కలెక్టర్ ను శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికలు అందజేశారు అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న న్యాయమూర్తులకు, అటవీ శాఖ వసతిగృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు సాయికుమార్, ఉపేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఇతర అధికారులు, కోర్టు అధికారులు, న్యాయమూర్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నకుస్లి సర్పంచ్

కుస్లీ నుండి ప్రేమనగర్ తాండ వరకు తన సొంత నిధులు 50 వేల తో రోడ్డు తత్కాలిక మరమ్మత్తు పనులు..........

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచును అభినందించిన ప్రేమ్ నగర్ తాండ వాసులు....



రోడ్డుపై ఉన్న గుంతలను పూడుస్తున్న ట్రాక్టర్



రోడ్డుపై ట్రాక్టర్లతో మట్టి పోస్తున్న దృశ్యం



తన అనుచరులతో దగ్గరుండి రోడ్డు పనులను చేయిస్తున్న సర్పంచ్ నర్వాడీ ప్రవీణ్ పటేల్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామం నుండి ప్రేమనగర్ తాండకు సొంత నిధులతో మట్టి రోడ్డుపై ఉన్న గుంతలను తాత్కాలికంగా మరమ్మత్తు పనులను కుస్లీ సర్పంచ్ నర్వాడే ప్రవీణ్ పటేల్, దాదాపు 50 వేల వరకు తన సొంత డబ్బులను ఖర్చు చేసి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను మట్టితో కుస్లి నుండి ప్రేమ్ నగర్ తాండ,వరకు రోడ్డు బాగు చేయించడం జరిగింది ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కుస్లి నుండి ప్రేమ్ నగర్ తండా వరకు తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయిస్తానని చెప్పిన మాట ప్రకారం ఆదివారం రోజు రోడ్డు తాత్కాలిక మరమ్మత్తు చేయడంతో ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చడంతో ప్రేమ్ నగర్ తండా, వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలూరి రాజు, మాజీ ఎంపీటీసీ భూమన్న, కడుగొల్ల ప్రవీణ్, రమకాంత్ పటేల్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిర్మాణనాణ్యతతనిఖీ చేసినఅష్ట సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్





దగ్గరుండి తారు రోడ్డు పనులను పరిశీలిస్తున్న అష్ట సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్,

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 4 అమృత్ తెలంగాణ ముధోల్ మండలం విట్టోలి తాండ నుండి అష్ట గ్రామం వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ గారు గేజ్‌తో పరిశీలించారు. రోడ్డు మందం, లెవెలింగ్ తదితర అంశాలను గేజ్ ద్వారా తనిఖీ చేస్తూ పనులు నాణ్యతతో జరగాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు నిర్మాణం పటిష్టంగా ఉండాలని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ రోడ్డు పనులు పూర్తయితే రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయని పేర్కొన్నారు.

# సీఎం కప్ పోటీల నిర్వహణపై నిర్మల్ ఖానాపూర్ ఎమ్మెల్యేలతో చర్చించిన డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి.





: సీఎం కప్ నిర్వాణపై ఖానాపూర్ నిర్మల్ ఎమ్మెల్యేలతో భేటీ అయిన డి వై ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి,

నిర్మల్ జిల్లా జనవరి 4 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో నిర్వహించనున్న రెండవ సీఎం కప్ పోటీలు-2026 లకు సంబంధించి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి ఆదివారం నిర్మల్, ఖానాపూర్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్ లను వారి వారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం కప్ పోటీల నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్యేలు, డివైఎస్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు..సీఎం కప్ పోటీలలో భాగంగా నిర్వహించే టార్చ్ ర్యాలీ, క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కప్ పోటీల నిర్వహణకు సంబంధించి వివరాలను డివైఎస్ఓ, ఎమ్మెల్యేలకు వివరించారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో డివైఎస్ఓతో పాటు, ఎస్ఎఫ్జి సెక్రటరీ రవీందర్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు భోజన్న, ఇమ్రాన్, పోశెట్టి లు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి : ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



మునిసిపల్ ఎన్నికలపై కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



సమావేశానికి హాజరైన బిజెపి కార్యకర్తలు

నిర్మల్ జిల్లా భైంసా జనవరి 4 అమృత్ తెలంగాణ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. ఆదివారం భైంసా పట్టణంలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో పట్టణ బిజెపి నాయకుల తో, సమావేశం అయినా సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే ఆధారంగా, అందరి అభిప్రాయం మేరకు బిజెపి పార్టీ టికెట్ లు ఖరారు అవుతాయన్నారు. ఐక్యంగా ఉంటేనే విజయం సాధించగలుగుతామని అన్నారు. పట్టణంలో వాడుల వారీగా ఉన్న ఓటర్ లిస్టులో అవకతవకలు జరిగాయని నాయకులు కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. కలిసికట్టుగా ఉందామని, పార్టీ ఆదేశాలకు, శిరసావహిద్దామని నాయకులు ఈ సందర్భంగా నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జిల్లా కార్యదర్శి తాడేవార్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవి తో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం...బ్రహ్మంగావ్ సబ్ స్టేషన్ పరిధిలో

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 4 అమృత తెలంగాణ ముధోల్ మండలంలోని బ్రహ్మణగావ్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ప్రజలకు తెలియజేయునది ఏమనగా, బ్రహ్మణగావ్ సబ్‌స్టేషన్ ద్వారా సరఫరా అవుతున్న గ్రామాలకు (సోమవారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నిర్దేశిత విద్యుత్ అంతరాయం ఏర్పడును. ముధోల్ నుండి వడ్తాల్ గ్రామం వరకు ఉన్న వివిధ ప్రదేశాలలో రోడ్డుదాటే విద్యుత్ లైన్లకు అవసరమైన క్లియరెన్స్ పెంచుట కోసం కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టబడుచున్నందున ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని., ప్రభావిత గ్రామాల వినియోగదారులు కలుగనున్న అసౌకర్యానికి మన్నించి, పనులు సజావుగా పూర్తిచేయుటకు సహకరించవలసిందిగా కోరుచున్నాము

# గెలిచిన సర్పంచులకు బాల్య మిత్రుల ఆత్మీయ సన్మానం.



సర్పంచులుగా గెలిచిన బాల్య మిత్రులను సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జిజనవరి 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో 2022, 23 సంవత్సరంలో విద్యాభ్యాసం చేసిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం నర్సాపూర్ మండలంలో మిత్రులు ముగ్గురు హెూరా హోరిగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచులుగా గెలిచిన సందర్భంగా అందరూ మిత్రులు ఆనందంతో గెలిచిన మిత్రులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నర్సాపూర్ జి స్కూల్ నందు సన్మానించడంజరిగింది రాంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చిన్నోళ్ల విజయలక్ష్మ ప్రవీణ్ కుమార్, నందన్ జిపి కూన హేమలత మహేష్ కుమార్, శ్రీఅర్లి కే జిపి చంద్యాల మురళి, మరియు

నర్సాపూర్ మేజర్ గ్రామపంచాయతీ ఐదవ వార్డ్ మెంబర్ సట్ల శ్రీనివాస్, గెలుపొందడంతో గెలుపొందిన మిత్రులకు సన్మానం చేయడం జరిగింది

# మాల సంఘం జెండా ఆవిష్కరణ



మీడియా సమావేశంలో మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతున్న దృశ్యం



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ జిల్లా కమిటీ పిలుపుమేరకు మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని తాంసి బి గ్రామంలో మన జెండా ఆవిష్కరించడం జరిగింది. మాల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ అధ్యక్షులు లింబాద్రి వారి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే మనం అనేక పదవులు పొందుతున్నామని తెలిపారు. ఈ జెండా పండుగ ముఖ్య ఉద్దేశం మాలలందరినీ ఏకం చేసి మన హక్కులను సాధించుకోవడం,మన ఐక్యతను చాటడం అని తెలిపారు.కావున మాలలందరూ కలిసి ఉండాలని తెలిపారు.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ాజ ల వర్గీకరణ వలన మాలలకు మరియు మాలల ఉప కులాలకు చాలా అన్యాయం జరిగిందని తెలియజేశారు. ఈ ప్రభుత్వం వెంటనే యస్సి ల వర్గీకరణ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న సీనియర్ నాయకులు సింగరి అశోక్ , మాజీ అధ్యక్షులు సూరం భగవాండ్లు అసోసియేట్ అధ్యక్షులు రాళ్ళబండి శంకర్ ,దాసరి బాబన్న సంటి రవి , చిలుక పొచ్చన్న ,తొగరి ప్రకాష్ , కుట్ల రమేష్ ,కప్పర్లగ్రామ అధ్యక్షులు సాగర్ తాంసి బి గ్రామ నాయకులు కళ్యాణ్, ప్రకాష్,అశోక్ గ్రామ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# బాధలో ఓదార్పు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా జనవరి 4 అమృత్ తెలంగాణ భైంసా మండలంలోని కోతుల్ గామ్ గ్రామనికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ఏనుగు గంగారెడ్డి, తల్లి ఏనుగు వెంకట లక్ష్మ, ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, బాధిత కుటుంబన్నీ పరామర్శించి వారికి ఆ భగవంతుడు అన్ని విధాలుగా మనోధైర్యాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు పాల్గొన్నారు

# మొత్తం కేంద్ర నిధులతో చేపట్టే పనులు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యేల భూమి పూజ





భూమి పూజ చేస్తున్న ఎంపీ జి నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. స్థానిక తాంసి బస్టాండ్ వద్ద పూర్తిగా కేంద్రం నిధులు 107 కోట్లు తో చేపట్టే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే ఆదివారం భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్మించ తలపెట్టిన అండర్, ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు అర్ధాంతంగా ఆగిపోయాయని అన్నారు. ప్రస్తుతం కేంద్రం పూర్తిస్థాయి నిధులతో ఈ పనులను చేపడ్డటం జరుగుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా మూతపడిన సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కృషి చేస్తే, తాను ఫ్యాక్టరీ నీ అమ్ముకుంటున్నారని బీఆర్ఎస్ వారు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు నష్టపరిహారం విషయంలో తను అండగా ఉంటానన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన ప్రజా ట్రస్టు చైర్మన్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్రావు పటేల్

నిర్మల్ జిల్లా జనవరి 4 అమృత జనవరి 4 అమృత్ తెలంగాణ టాకిలి గ్రామానికి చేందిన ప్రసాద్ పాటిల్ కేశవ్ అనే వ్యక్తి ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్ రావు పాటిల్, గ్రామస్తులతో కలిసి వారి కుటుంబీకులను పరామర్శించడం జరిగింది బాధిత కుటుంబ సభ్యులకు బలంగా ఉండాలని కోరడంజరిగింది

# స్వర్ణగిరిలో ఘనంగా ధనుర్మాసోత్సవాలు..

భువనగిరి అమృత్ తెలంగాణ: .ప్రముఖ వైష్ణవ పుణ్యక్షత్రమైన యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజు అండాల అమ్మవారికి నవ కలశ పంచామృతాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. నేటి ఉదయం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని గత నెల 30 నుండి జనవరి 8 వ తేదీ వరకు నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకలలో భాగంగా కుటుంబ సభ్యులతో స్వర్ణగిరీశున్నీ దర్శించుకున్నట్లు తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి , పి.వి శ్రీనివాస రావు కుటుంబ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు విచ్చేసిన అతిథులకు వేద ఆశీర్వాసనం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ వారికి స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు.

# స్వర్ణగిరిలో ఘనంగా ధనుర్మాసోత్సవాలు..


భువనగిరి కలెక్టరేట్ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షత్రమైన యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజు అండాల అమ్మవారికి నవ కలశ పంచామృతాభిషేకాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. నేటి ఉదయం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని గత నెల 30 నుండి జనవరి 8 వ తేదీ వరకు నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకలలో భాగంగా కుటుంబ సభ్యులతో స్వర్ణగిరీశున్నీ దర్శించుకున్నట్లు తెలిపారు.

# ఇందిరా భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కోసం ఈ త్యాగానికైనా సిద్ధం.. రాజ్యాంగా పరిరక్షణ మా లక్ష్యం..







జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 04:జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ప్రత్యేక ఆహ్వానితులు వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోల్లకే పార్టీ టిక్కెట్ స్థానిక సంస్థల్లో ఆదిపత్యం చెలాయించాలని చూస్తే మెడలు పట్టి గెంటాయాలని పిలుపు..జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలే రథ సారథులు..1987 నుండి 2019 మినహా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండావేగురవేసినం.కాంగ్రెస్ పార్టీ జగిత్యాల పట్టణంలో ఆధిపత్యం కొనసాగుతోంది.బీఆర్ఎస్ పాలనలో ఐదేళ్ల మున్సిపల్ పాలనలో 16 మంది కమిషనర్లు మార్చిన బీ ఆర్ ఎస్ ఘనత. ఏసీబీ దాడులు, విజిలెన్స్ తనిఖీలు ఎనిమిది మంది అధికారులు జైలు పాలయ్యారు. బీ ఆర్ ఎస్ పాలనకు అద్దం పట్టింది.కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆదర్శంగా నిలిచింది.నిత్యం త్రాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.వై ఎస్ పాలనలో జగిత్యాలలో కేవలం 200 కే ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చినాము.ఉమ్మడి రాష్ట్రంలో అంగడి చిట్టి లేని ఏకైక మున్సిపాలిటీ జగిత్యాల మున్సిపాలిటీ.వేలాదిమంది నిరుపేదలు ఆర్థిక భారం లేకుండా అంగడి చిట్టి రద్దు చేసినం.ఒక్కో చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి ఏడాదికి 10000 చొప్పున ఇరవై ఏళ్లుగా 2 లక్షల మేర ఆదా చేసినం.పాత బస్టాండ్, అంగడి బజార్,టౌన్ హాల్ గదులు నిర్మించి, ఏటా రెండు కోట్ల ఆదాయం సమకూర్చినం. దళితులకు సామూహిక భవనాల కోసం ఆత్మ గౌరవం నిలబెట్టేలా స్థలాలు కేటాయించినం.దగ్గులమ్మ గుడి ప్రత్యేక స్థలం కేటాయించి, అభివృద్ధికి తోడ్పడినం. గంగపుత్రుల కోసం కొత్త బస్టాండ్ వద్ద చేపల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినం.అన్నపూర్ణ చౌరస్తాలో కూడా చేపల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినం బస్తీ దవాఖానాలు 20 ఏళ్ల క్రితం గాంధీ నగర్, ఖిల్లా గడ్డ, మిషన్ కాంపౌండ్ వద్ద అర్బన్ దవాఖాన ఏర్పాటు చేసినం. కటిక సోదరులకు చింతకుంట వద్ద స్లాటర్ హౌస్ ఏర్పాటు చేసినం.బీఆర్ ఎస్ పాలనలోపదేళ్లు నిద్ర పోయి.. జేబు నింపుకున్నారు.అభివృద్ధి అంటే నాయకుల జేబులు నింపేందుకు కాదు..జగిత్యాల మున్సిపాలిటీపై గౌరీ శంకర్ కు మున్సిపల్ పవర్ ఆఫ్ అట్టర్నీ రాసి ఇచ్చారా అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంగళవారం చేపట్టే ఆదిలాబాద్ బంద్ ని విజయవంతం చేయాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వ్యవసాయ రైతులను ఇబ్బంది కి గురి చేస్తున్నాన సీఎం, రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.. ఆదివారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి అదిలాబాద్ బంద్ సంపూర్ణంగా మద్దతు లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు.. సోయాబీన్ కొనుగోళ్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల మానసిక స్థితితో ఆటలాడుకుంటుందన్నారు. ఇలాంటి తరుణంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు ధైర్యాన్ని కల్పిసస్తూ వారికి అండగా నిలుస్తామన్నారు. రైతులకు పూర్తి న్యాయం జరిగేంతవరకు ఆందోళన కార్యక్రమాలతో ముందుకు పోతామన్నారు..


# మాజీ మ్మెల్యే విట్టల్ రెడ్డి,ని పరామర్శించిన నిర్మల్ జిల్లా (డీసీసీ)కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్.......

నిర్మల్ జిల్లా బైంసా జనవరి 4 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని దేగాం గ్రామం లోని ముధోల్ నియోజకవర్గ మాజీ ఏమ్మెల్యే విఠల్ రెడ్డి కుమార్తె సులోచన, గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ( డీసీసీ)కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, ఆదివారం రోజు మాజీ ఏమ్మెల్యే విఠల్ రెడ్డి, స్వంత గ్రామం అయిన దేగాంలో వారి నివాసంలో కలిసి పరామర్శించి సానుభూతి తెలిపారు. డీసీసీ అధ్యక్షులు వెంట నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమాంద్ ఆలీ, మైనారిటీ నిర్మల్ జిల్లా నాయకుడు జూనైద్ ఉన్నారు.




మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని పరామర్శిస్తున్న నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్,

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన కేడీ!



అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేషు మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కొంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒణుకు..బెణుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి



చిరు కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.




# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!



ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com